సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాతాపాల్

# దేశాన్ని దోచుకుంటున్న బీజేపీ

**మోదీ తాబేదార్లకు రూ. లక్షల కోట్లు • ఏఐసీసీ అధికార ప్రతినిధి సుజాతాపాల్**

వరంగల్, మార్చి 27 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని దోచుకుంటోందని ఏఐసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ మీడియా ఇన్‌చార్జి సుజాతా పాల్ విమర్శించారు. బుధవారం హనుమకొండ డీసీసీ భవన్‌లో ఆమె మాట్లాడుతూ.. నరేంద్రమోదీ తాబేదార్లకు రూ. లక్షల కోట్ల కాంట్రాక్ట్‌లు కట్టబెడుతున్నారని ఆరోపించారు. అధికార దాహంతో రాష్ట్రాల్లోని విపక్ష ప్రభుత్వాలను కూలదోస్తున్నారని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్‌లు అక్రమమని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చందా ఇవ్వు.. దందా చేసుకో అన్న చందంగా వ్యవహరిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యాన్ని మోదీ ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. అలాగే కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అధికార ప్రతినిధులను జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియమించి నియామక పత్రాలను అందించారు. రావుల శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మాని శేఖర్‌రావు, తక్కళ్లపల్లి రవీందర్‌రావును నియమించారు. పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధిగా చాడ కొమురారెడ్డి, జంగం రమేశ్, నర్సంపేటకు సొంటి రంజిత్‌రెడ్డి, వర్ధన్నపేటకు బార్ల సదాశివ్‌ను నియమించారు. వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెంకటస్వామి పాల్గొన్నారు.

మొక్క అందిస్తున్న కార్యకర్త

## కడియం కావ్యకు పలువురి శుభాకాంక్షలు

హనుమకొండ, మార్చి 27 : బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు పులవురు శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండలోని ఆమె నివాసంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## 'వైల్డ్‌లైఫ్ సొసైటీ సభ్యుడిపై పోలీసులు దాడి చేయలేదు'

శాయంపేట, మార్చి 27 : ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ జిల్లా కమిటీ సభ్యుడు మారెపల్లి సునీల్‌పై పోలీసులు దాడి చేయలేదని ఎస్సై ప్రమోద్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న మండలంలోని పత్తిపాకలో ఇద్దరు వేటగాళ్లు ఉడుతలు పడుతున్నారు. వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు సునీల్, తన స్నేహితులతో అక్కడికి వెళ్లి వేటగాళ్లను కొడుతున్నట్లు డయల్ 100కు ఫోన్ వచ్చింది. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. స్టేషన్‌లో ఇరువర్గాలు గొడవపడడంతో స్టేషన్‌లో ఉన్న ఇన్‌చార్జి వేటగాళ్లను, వారిని కొట్టిన సునీల్‌ను మందలించి స్టేషన్‌లో కూర్చోబెట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం ఇద్దరు వేటగాళ్లను ఫారెస్ట్ వారికి అప్పగించినట్లు తెలిపారు. సునీల్‌పై కేసు నమోదు కాలేదన్నారు. పోలీసులు సునీల్‌పై దాడి చేయలేదని, ఇందులో వాస్తవం లేదని ఎస్సై స్పష్టం చేశారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో వసతుల పరిశీలన

పరకాల, మార్చి 27 : పీవో, ఏపీవోలకు మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించనున్న పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వసతులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి పరిశీలించారు. శిక్షణ సమయంలో పీవో, ఏపీవోలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

మోహన్ (ఫైల్)

హసన్‌పర్తి, మార్చి 27: రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం తెల్లవారుజామున హసన్‌పర్తిలోని నాగమయ్య ఆలయం ఎదురుగా జరిగింది. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. హనుమకొండ నుంచి హసన్‌పర్తి మీదుగా కరీంనగర్ వెళ్తున్న లారీని ఎదురుగా వేగంగా వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. దీంతో సూర్యాపేట జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ బానోత్ మోహన్(40) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురుగా వచ్చిన మంచిర్యాల జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ జీ మనోహర్(40) గాయపడగా, వరంగల్ ఎంజీఎం దవఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## నెక్కొండలో వ్యక్తి అదృశ్యం

అశోక్ (ఫైల్)

నెక్కొండ, మార్చి 27: మండలంలోని మడిపెల్లిలో కిరాణా షాపు నిర్వహిస్తున్న పానుగంటి అశోక్(31) అదృశ్యమయ్యాడు. అతడి భార్య ప్రవీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ బుధవారం తెలిపారు. ఈ నెల 25న అశోక్ తన భార్యతో గొడవపడి ఇంటి వద్దే సెల్‌ఫోన్, బైక్ వదిలేసి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసిన వారు 8712685236 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

## మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

కాశీబుగ్గ, మార్చి 27: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు ఇస్తున్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. 29న గుడ్ ఫ్రైడే, 30న వారాంతపు యార్డు బంద్, 31న వారాంతపు సెలవు ఉన్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 1 నుంచి మార్కెట్‌లో క్రయవిక్రయాలు జరుగుతాయని తెలిపారు.

## తైబజార్ వేలం ఖరారు

పర్వతగిరి, మార్చి 27: అన్నారం షరీఫ్ తైబజార్ వేలం ఖరారైనట్లు ప్రత్యేకాధికారి ఎంపీవో పాక శ్రీనివాస్ తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి వేలం పాటలో రూ. 33,95,000కు ఎస్‌కే సమ్రీన్ సాలెహ దక్కించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మొహినుద్దీన్, సిబ్బంది యాకయ్య పాల్గొన్నారు.

## కత్తితో ఒకరిపై దాడి

కాజీపేట, మార్చి 27 : కాజీపేట పట్టణానికి చెందిన వ్యక్తిపై కత్తితో దాడి చేసిన నిందితుడిపై బుధవారం రాత్రి కేసు నమోదైంది. కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని జూబ్లీమార్కెట్‌కు చెందిన పల్లపు లక్ష్మణ్(38) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంటి ఎదుట నల్లా కనెక్షన్ కోసం తీసిన రాళ్ల వల్ల ఆటో పార్క్ చేసేందుకు ఇబ్బందిగా ఉండడంతో లక్ష్మణ్ వాటిని తీసి చీకటి సమ్మయ్య ఇంటి ప్రహరీ పక్కన పెడుతున్నాడు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన సమ్మయ్యతో లక్ష్మణ్ మాట్లాడుతుండగా సమ్మయ్య కొడుకు సుశీల్ కుమార్ కత్తి పట్టుకుని వచ్చి లక్ష్మణ్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు లక్ష్మణ్‌ను దవాఖానకు తరలించారు. లక్ష్మణ్ భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు ఎస్సై శివకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫ్రిజ్‌పర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- నోడల్ అధికారుల పాత్ర కీలకం
- ఓటుహక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి
- వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, మార్చి 27: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో బుధవారం ఆమె జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, సంధ్యారాణితో కలిసి సార్వత్రిక ఎన్నికలకు నియమించిన ఆయా విభాగాల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సిబ్బంది నిర్వహణ, శిక్షణ, మెటీరియల్, రవాణా, స్వీప్, శాంతి భద్రతలు, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, ఈటీబీపీఎస్, వ్యయ పర్యవేక్షణ, ఓటర్ల జాబితా, మీడియా మేనేజ్‌మెంట్, ఎంసీఎంసీ, సోషల్ మీడియా యూనిట్లు, కంప్లెయింట్, మానిటరింగ్ సెల్ 1950 కాల్ సెంటర్ల నిర్వహణ తదితర విభాగాల నోడల్ అధికారులకు ఎన్నికల కోడ్ సమయంలో నిర్వర్తించాల్సిన విధులపై కలెక్టర్ వివరించారు. ఆయా విభాగాల జిల్లా నోడల్ అధికారులు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సిబ్బంది సమన్వయంతో నివేదికలు సేకరించి, సమగ్ర నివేదికలను నిర్దేశిత కాలంలో తప్పని సరిగా పంపాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి కచ్చితంగా ఓటుహక్కు వినియోగించుకుందుకు ఫారం-12 సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీ-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, డీఆర్‌వోలు శ్రీనివాస్, గణేశ్, ఆర్డీవోలు దత్తు, కృష్ణవేణి పాల్గొన్నారు.

**ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి**

స్వీప్ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆమె స్వీప్ కార్యక్రమాల కార్యాచరణపై సమీక్షించారు. వరంగల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ శాతం జరిగిన అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటర్లను ఆకర్షించేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోని అర్హత ఉన్న వారిని వచ్చే నెల 15లోగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువ ఓటర్లు ఓటుహక్కు పొందేలా స్కిట్, 2కే రన్, 5కే రన్, ఫ్లాష్ మాబ్ తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమీక్షలో స్వీప్ జిల్లా నోడ ల్ అధికారి భాగ్యలక్ష్మి, డీపీఆర్వో అయూబ్‌అలీ, డీఈవో వాసంతి, ఇండస్ట్రీస్ జీఎం నరసింహమూర్తి, డీపీవో కల్పన తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మార్చి 27 : గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో తాగునీటికి సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరాకు సంబంధించి బోర్లు, చేతిపంపులు, మోటర్లు, పైప్‌లైన్ల మరమ్మతులు, మిషన్ భగీరథ నీటి సరఫరా తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సరఫరాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ డీఈలు సునీత, శ్వేత, చంద్రూనాయక్, జీవన్ ప్రకాశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

హనుమకొండ, మార్చి 27 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని తెలంగాణ రాష్ట్ర మాల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మగ్గిడి దర్గాస్వామి ఒక ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 180 మంది రైతు ఆత్మహత్యలు చేసుకున్నారని, సుమారు రూ. 20లక్షలకు పైగా పంట నష్టం జరిగిందని విమర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రంలో పంట నష్టం జరిగిందని, ఎకరాకు రూ. 10వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతులు బాగుంటనే దేశం బాగుపడుతుందన్నారు. రైతులకు బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన రూ. 2లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## 'రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న జాతీయ పార్టీలు'

ఖానాపురం, మార్చి 27: దేశంలో అతిపెద్ద జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్నాయని ఎంసీపీఐ(యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. బుధవారం మనుబోతులగడ్డలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల అవసరాల కన్నా అధికారమే పరమావధిగా పని చేస్తున్నాయని విమర్శించారు. రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఫోన్‌ట్యాపింగ్ విషయాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిన కాంగ్రెస్‌కు పాలించే అర్హత లేదన్నారు. ఈడీ, సీబీఐతో రాజకీయాలను శాసించాలనుకుంటున్న బీజేపీకి ప్రజలు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిస్తున్నారు. సమావేశంలో బాబురావు, యాదగిరి, హరిబాబు, కొమురయ్య, ఎలీషా, రాఘవులు, నర్సయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొండా సురేఖ

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

కాశీబుగ్గ, మార్చి 27: వరంగల్ 19వ డివిజన్ ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర పర్యాటక, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరంగల్ తూర్పు ప్రజల సమస్యల పరిష్కారం కోసం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వారానికి ఐదు రోజులు క్యాంప్ ఆఫీసులోనే ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కాగా, క్యాంపు కార్యాలయాన్ని గత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో అప్పటి రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గత జూన్ 17న అధికారికంగా ప్రారంభించారు. మంత్రి సురేఖ మళ్లీ అదే కార్యాలయాన్ని ప్రారంభించడం కొసమెరుపు. అనంతరం చైర్మన్ నర్మెట్ట ప్రేమ్‌కుమార్ ఏర్పాటు చేసిన ప్రేమ్ హెల్పింగ్ ట్రస్టును మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ చంద్రమౌళి

## పింగిళి కళాశాలలో జాతీయ వర్క్‌షాప్

నయీంనగర్, మార్చి 27 : వడ్డేపల్లి ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాల(అటానమస్)లో బుధవారం 'డాటా అనాలసిస్ యూజింగ్ ఎస్‌సీఎస్‌ఎస్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ బుధవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కేయూ రసాయన శాస్త్ర విభాగం విశ్రాంత ఆచార్యులు సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వర్క్‌షాప్‌కు తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల నుంచి అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేయూ ఏసీవోఈ డాక్టర్ తిరుమలాదేవి, ఐడీ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజారెడ్డి, వర్క్‌షాప్ కన్వీనర్ మంగమ్మ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, సీవోఈ రామకృష్ణారెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ పార్వతి, కో కన్వీనర్ జగదీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాధవి, సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

**రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్**

చెన్నారావుపేట, మార్చి 27: ఉప్పరపల్లి నుంచి దీక్షకుంట్లకు వెళ్లే దారిలో వరద తాకిడిని తట్టుకునేలా శాశ్వత కల్వర్టు నిర్మాణం చేపట్టాలని తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, మార్కండేయ డిమాండ్ చేశారు. బుధవారం కల్వర్టు నిర్మాణ ప్రాంతాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. ఏటా వర్షాకాలంలో ఉప్పరపల్లి శివారులోని చెరువు నుంచి వచ్చే వరదతో ఇరుగ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు అయినా కాంట్రాక్టర్ పైపులు వేసి రోడ్డు వేయాలని చూస్తున్నాడని ఆరోపించారు. అలా కాకుండా శాశ్వత నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చింతకింది ఐలయ్య, వీరన్న, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ శ్రీవాత్సవ

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

హనుమకొండ, మార్చి 27 : మానవ అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం నిత్యం అవసరమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ చేతన్ శ్రీవాత్సవ అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం 'ఫినెటిక్ విప్లవం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సేవలు పూర్తిగా డిజిటలైజేషన్ అయ్యాయన్నారు. నరేన్ మాట్లాడుతూ.. స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యంతో ప్రపంచ వ్యాపార రంగం నడుస్తున్నదన్నారు. ప్రొఫెసర్ నరేశ్ రెడ్డి మాట్లాడుతూ.. డిజిటల్, ఈ కామర్స్ విధానంతో జేబులో జీరో మనీతో ఆర్థిక లావాదేవీలను కొనసాగించొచ్చన్నారు. బ్యాంకింగ్ రంగంలో వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌తో ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో రమేశ్, సెమినార్ డైరెక్టర్ కనకయ్య, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ప్రొఫెసర్ రాజేందర్, గిరిప్రసాద్, పీఆర్వో ఆదిరెడ్డి, హరికుమార్, ఓయూ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ నాయక్

## 'భూదాన్ భూములకు రక్షణ కల్పించండి'

నయీంనగర్, మార్చి 27 : అన్యాక్రాంతమవుతున్న భూదాన్ భూముల రక్షణకు తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డ్ ఏర్పాటు చేయాలని, భూముల అక్రమాలపై సీఐడీ విచారణ జరుపాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. అక్రమార్కులు వేల కోట్లు విలువ చేసే భూదాన్ భూములను ఆక్రమించుకుని కట్టిన ఫ్యాక్టరీలు, కోటలు కూల్చి నిరు పేదలకు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కమటం ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడు దుద్దిళ్ల రామస్వామి, ప్రధాన కార్యదర్శి వాంకె శ్రీనివాసరావు, కార్యదర్శి గంటె తిరుపతి పాల్గొన్నారు.

# రైల్వే ఆస్తుల పరిరక్షణే ఆర్పీఎఫ్ లక్ష్యం

**ఆర్పీఎఫ్ ఐజీ, పీసీఎస్సీ అరోమా సింగ్ ఠాకూర్**

కాజీపేట రైల్వే ఆర్పీఎఫ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఆర్పీఎఫ్ ఐజీ అరోమా సింగ్ ఠాకూర్

కాజీపేట, మార్చి 27 : రైల్వే ఆస్తులను కాపాడడమే ఆర్పీఎఫ్ లక్ష్యమని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఆర్పీఎఫ్ ఐజీ, (పీసీఎస్సీ) ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమా సింగ్ ఠాకూర్ అన్నారు. కాజీపేటలోని ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే కేసుల గురించి ఆరా తీసి, సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం రైల్వే వీఐపీ లాంగ్‌లో కాజీపేట ఆర్పీఎఫ్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆర్పీఎఫ్ సురక్షా సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికులను భద్రంగా గమ్యస్థానాలకు చేర్చడమే అందరి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఏఎస్‌సీ దేబా బేహార్, కాజీపేట, వరంగల్ ఆర్పీఎఫ్ సీఐలు సంజీవరావు, కృష్ణ పాల్గొన్నారు.

బ్యాంకు మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ రవీందర్‌రావు

## డీసీసీబీ టర్నోవర్ రూ.1,893 కోట్లు

**రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం • చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

సుబేదారి, మార్చి 27 : బ్యాంకు పాలకవర్గం, ఉద్యోగులు సమష్టి కృషి, పీఏసీఎస్ చైర్మన్ల సహకారంతో డీసీసీ బ్యాంకు రూ.1,893 కోట్ల టర్నోవర్‌కు చేరిందని బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. బుధవారం హనుమకొండలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు. ముందుగా సీఈవో ఎండీ వజీర్ సుల్తాన్ బ్యాంకు వార్షిక పురోగతి నివేదికను చదివి వినిపించారు. తర్వాత చైర్మన్ మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాల క్రితం రూ.800 కోట్ల టర్నోవర్ ఉన్న బ్యాంకును రూ.1,893 కోట్లకు తీసుకెళ్లామని, రూ.18 కోట్ల లాభం గడించామని పేర్కొన్నారు. ఒక్క సీజన్‌లో రైతులకు రూ.350 కోట్ల పంట రుణాలు చెల్లించి జాతీయ అవార్డులు తీసుకున్నామన్నారు. ఈ ఏడాదిలో మహిళా సంఘాలకు రూ.85కోట్లు, పీఎంఈజీపీ కింద 86 మందికి రూ.10 కోట్లు, హౌసింగ్ లోన్లు, విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్లు ఇస్తున్నామని తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు చెట్టుపల్లి మురళీధర్, రమేశ్, శ్రీనివాస్, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్

## ప్రపంచం చూపు భారత్ వైపు..

**బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్**

వరంగల్, మార్చి 27 : ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. బుధవారం హంటర్‌రోడ్డులో పార్లమెంట్ పరిధిలోని ముఖ్య కార్యకర్